క్లుప్తంగా

క్రీడా దుస్తుల వితరణ

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని హయాతీనగరంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకుంటూ, క్రీడల్లో రాణిస్తున్న నిరుపేద విద్యార్థినులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాలలో బుధవారం మాజీ సైనికుడు చిరంజీవి, నరసన్నపేటకు చెందిన సీఏ ఆర్.కిషోర్ చంద్ర ఆర్థిక సాయంతో క్రీడా దుస్తులను, కిట్లు ప్రిన్సిపాల్ గొలివి స్వరాజ్యలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. దాతలకు ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

సైన్స్‌ను వినియోగించుకోవాలి



డీఈవో తిరుమల చైతన్యకు క్యాలెండర్ అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం: ప్రజలు నిత్య జీవితంలో సమస్యల పరిష్కారం, సమాజాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, దేశ స్వావలంభన కోసం సైన్స్‌ను వినియోగించుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కుప్పిలి కామేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్‌లు పిలుపునిచ్చారు. బుధవారం 2025 సంవత్సరం జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ క్యాలెండర్లను డీఈవో డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఎస్.శశిభూషణరావు, డీడీఈవో ఆర్.విజయకుమారి, జిల్లా ఖజానా అధికారి సీహెచ్ రవికుమార్‌లకు అందించి నూతన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.కిషోర్‌కుమార్, ఎల్.బాబూరావు, బి.శ్రీరామమూర్తి, బి.ధనలక్ష్మి, బి.రవికుమార్, ఎస్.స్వర్ణకుమారి, పి.వసుంధరా దేవి, శాంతిప్రియ, కె.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ



నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదిత్య వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తులు, పండ్లను వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పాలు మహంతి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ అంతా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, క్లబ్ అధ్యక్షుడు బురిడి గౌరీ శంకర్, కార్యదర్శి శాంతారామ్, కోశాధికారి పేట గణేష్, జి.ఆర్.జి.నాయుడు, బి.ప్రభాకర్ పట్నాయక్, ఎస్.పి.జె.ప్రేమ్ కుమార్, ఎల్.పార్వతీశం, డాక్టర్ వండాన సిమ్మన్న, మన్మథరావు, భానుమూర్తి, వేణుగోపాల్‌రావు, కొండబాబు, లక్ష్మణరావు, ఆర్.డి.శ్రీను, అప్పారావు పాల్గొన్నారు.

కుర్రకారు.. తగ్గాలి జోరు

- రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలతో చెలగాటం
- ఆర్ట్స్, ఉమెన్స్ కాలేజీ రోడ్డుల్లో అధిక వేగంతో రైడింగ్
- స్పీడ్ బ్రేకర్లు అవసరమంటున్న నగర ప్రజలు
- పట్టించుకోని పోలీస్, కార్పొరేషన్ అధికారులు



ఉమెన్స్ కాలేజీ రోడ్డులో కనిపించని స్పీడ్ బ్రేకర్లు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని ఆర్ట్స్, ఉమెన్స్ కాలేజీ రోడ్డుల్లో రాష్ డ్రైవింగ్‌తో ద్విచక్ర వాహనాలు దూసుకెళ్తున్నాయి. కాలేజీకి వచ్చే సమయం, వెళ్లే సమయాల్లో యువత అధిక వేగంతో వాహనాలు నడుపుతున్నారు. దీంతో అటువైపుగా వెళ్లే ప్రయాణికులు, కాలేజీ విద్యార్థుల ప్రాణాలు క్షణాల్లో గాల్లో కలిసిపోతున్నాయి. మరికొందరు గాయాలై అంగవైకల్యంతో బాధపడుతున్నారు. కొంతమంది వచ్చీరాని డ్రైవింగ్ చేస్తుంటే, మరికొందరు అమ్మాయిలను ఆకట్టుకునేందుకు రయ్ రయ్ మంటూ దూసుకెళ్తున్నారు. కాగా ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, ఉమెన్స్ కాలేజీ మార్గాల్లో రెండు వైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే కొంతమేర విలువైన ప్రాణాలు కాపాడవచ్చు. ఈ విషయాన్ని పలుమార్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ పోలీసులకు, కార్పొరేషన్ అధికారులకు విన్నవించుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 9 గంటలు, 11 గంటలు, మధ్యాహ్నం 1 గంట, సాయంత్రం 4 గంటల సమయాల్లో ఈ రెండు రోడ్డుల్లో అధికంగా రద్దీ ఉంటుంది. ఆ సమయాల్లో అధిక వేగంతో వస్తున్న వాహనాల వలన ప్రమాదాలు పెరుగుతున్నాయి.

ఇటీవల జరిగిన ప్రమాదాలు

ఇటీవల కాలంలో ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో ఓ విద్యార్థినిని ఒక యువకుడు బలంగా బండితో ఢీకొట్టి పారిపోయాడు. దీంతో ఆ అమ్మాయి కాలు విరిగిపోయింది. అంతేకాకుండా ఉమెన్స్ కాలేజీ రోడ్డులో ఓ అమ్మాయి రోడ్డు క్రాస్ చేస్తుండగా ఆటోవచ్చి ఢీకొంది. గట్టిగా రోడ్డుకి తగిలి నడుముకి బలమైన గాయాలు తగిలాయి. ఇలా అనేక సంఘటనలు ఉన్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవచూపి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరి



ఆర్ట్స్, ఉమెన్స్ కాలేజీ రోడ్డుల్లో స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరిగా ఉండాలి. కాలేజీ విడిచిపెట్టిన సమయాల్లో ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు నివారించాలంటే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని. లేకుంటే విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతుంటాయి.

– బోర గోపి,ఏబీవీపీ జిల్లా కన్వీనర్, శ్రీకాకుళం

రాష్ డ్రైవింగ్‌లు నియంత్రించాలి



శ్రీకాకుళం నగరంలోని పలు ప్రధాన రోడ్డుల్లో రాష్ డ్రైవింగ్‌లతో విలువైన ప్రాణాలు పోతున్నాయి. సంబంధిత అధికారులు చొరవచూపాలి. మత్తుతో బైక్‌లు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలి.

– గొండు మోహనరావు, ఉమెన్స్ కాలేజీ రోడ్డు, శ్రీకాకుళం



రోడ్డు దాటుతున్న విద్యార్థినులు



ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు లేని దృశ్యం

బెస్ట్ వాకర్స్ క్లబ్‌గా స్టార్ వాకర్స్ క్లబ్

శ్రీకాకుళం అర్బన్: వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పరిసరాల పరిశుభ్రత, సామాజిక సేవా రంగాల్లో ప్రతి నిత్యం నిమగ్నమవుతున్న వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ అన్నారు. ఏలూరులో ఇటీవల జరిగిన 33వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సమావేశంలో శ్రీకాకుళం జిల్లాకు వివిధ రంగాల్లో అవార్డులు రావడంపై మంగళవారం శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వాకర్స్ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఉత్తమ క్లబ్‌గా ఎంపికైన స్టార్ వనిత వాకర్స్ అధ్యక్షురాలు జి.లక్ష్మికి పుష్పగుచ్ఛంతో ప్రిన్సిపాల్ సురేఖ అభినందించి మాట్లాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి అత్యుత్తమ సేవకులుగా, అత్యుత్తమ క్లబ్‌గా స్టార్ వనిత, స్టార్ వాకర్స్ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఆర్ట్స్ కళాశాల అభివృద్ధిలో స్టార్ వాకర్స్ క్లబ్ కృషి ఎంతైనా ఉందన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్స్‌కు ఎంతో ఘన చరిత్ర ఉందని, వివిధ రంగాల్లో సేవలు అందించే ప్రముఖులు ఈ క్లబ్‌లో ఉండడం వల్ల క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఏలూరులో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ కాన్వెంక్షన్ సమావేశంలో ఉత్తమ క్లబ్‌గా ఎంపికైన స్టార్ వాకర్స్ క్లబ్, స్టార్ వనిత వాకర్స్ క్లబ్, ఉత్తమ ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పీజీ గుప్తా, గేదెల లక్ష్మి, బీవీ రవిశంకర్‌లను, క్లబ్ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ గేదెల ఇందిరాప్రసాద్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు శాసపు జోగినాయుడు, గుడ్ల జగ్గారావు, వాసుదేవరావు, ఎం.మల్లిబాబు, గోలీ ఉమామహేశ్వరరావు, డాక్టర్ ఓంకార్, తంగుడు నారాయణరావు, గుడ్ల గోపాలరావు, లాయర్ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సురేఖ

డాక్టర్ సిమ్మన్నకు సత్కారం

నగరంతో పాటు మురికివాడల్లో, పరిసర ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ వండాన సిమ్మన్నను లైన్స్‌క్లబ్ ఆఫ్ అరసవల్లి, స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. వైద్య రంగంలో నిస్వార్థ సేవలు అందిస్తున్నారని హర్షవల్లి క్లబ్ అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథం నాయుడు, వాకర్స్ ప్రతినిధి ఎస్.జోగినాయుడు అన్నారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఎం.మల్లిబాబు, నేతల అప్పారావు, పి.కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు



ప్రత్యేక అలంకరణలో విజయ గణపతి

శ్రీకాకుళం కల్చరల్: న్యూ ఇయర్ సందర్భంగా ప్రజలు దేవాలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం, సాయంత్రం దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పాలకొండ రోడ్డులోని విజయగణపతి దేవాలయంలో ఆలయ అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల అర్చకత్వంలో స్వామిని దర్శించుకునేందుకు ముందురోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకు ఆలయం తెరిచి పూజలు నిర్వహించారు.

ఆదమరిస్తే అంతే



శ్రీకాకుళం పరిధి 50వ డివిజన్ బైరివానిపేట గ్రామంలోని బాబా టెంపుల్‌కు వెళ్లే మార్గంలో ఎక్కడికక్కడే గోతులు తవ్వేసి వదిలేశారు. దీంతో స్థానికులు, గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. వాహనదారులు ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. – శ్రీకాకుళం రూరల్

వినూత్నంగా..



సాధారణంగా పంట రక్షణ కోసం ముళ్ల కంచె ఏర్పాటు చేస్తారు. కానీ మొక్కజొన్న పంటలకు మాత్రం ముళ్ల కంచె బదులుగా మహిళలు ధరించిన చీరలు తీసుకొచ్చి పొలం చుట్టూ ఇలా కంచెగా ఏర్పాటు చేశారు. ఈ చీరలు ఏర్పాటు చేస్తే పిచ్చుకలు, కాకులు, ఇతర జంతువుల పంటలోకి రాకుండా ఉంటాయిని రైతులు తెలిపారు. మండలం పరిధి జాడ–జగన్నాథవలస గ్రామాల మధ్యలో ఇలా చీరలు అడ్డుతెరగా పంటలు దర్శనమిస్తున్నాయి. – జి.సిగడాం

మేలుకొలుపు



లావేరు మండలంలోని చిన్నమురపాక గ్రామంలో ధనుర్మాసం పురస్కరించుకుని రామ మందిరం భజన మండలి భక్తులు మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడి గ్రామ పురజనులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తున్నారు. వేకువజామున స్నానమాచరించి వీధుల్లో భజనలు చేస్తున్నారు. – ఎచ్చెర్ల

హైందవ శంఖారావంకు తరలిరండి

గార: దేవాలయాల స్వయం ప్రతిపత్తి, సంస్కరణల కోసం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 5వ తేదీన నిర్వహించనున్న హైందవ శంఖారావంకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని సంఘ్ ప్రచారక్ మురపాక సన్యాసిరావు అన్నారు. బుధవారం గోరువానిపేట, కె.మత్స్యలేశం, కళింగపట్నం గ్రామాల్లో సభకు బయల్దేరుతున్న వ్యక్తులతో హిందూ సంఘాల సభ్యులు మాట్లాడారు. హిందువులు ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ్ ప్రచారక్ మాధవ్, జిల్లా సంయోజిక్ రుప్ప రమణమూర్తి, ఎస్ఎస్ఎఫ్ పంచాయతీ కన్వీనర్ మైలపిల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



కె.మత్స్యలేశంలో ప్రచారం నిర్వహిస్తున్న సంఘ్ సభ్యులు

బారులుతీరిన భక్తులు



శ్రీకాకుళం నగరంలోని పీఎన్ కాలనీలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు బారులుతీరారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం

వృద్ధాశ్రమంలో రొట్టెల పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్:

నగరంలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ఉన్న ప్రశాంతి వృద్ధ జనాశ్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం వృద్ధులకు తువ్వాళ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు, స్వీట్లు, పండ్లను మిమిక్రీ శ్రీనివాస్ చేతులమీదుగా పంపిణీ చేశారు. తమ్మా కామేశ్వరరావు దంపతులు, పాక్కుల శివప్రసాద్ దంపతులు, ఐఆర్‌కే అనిల్‌కుమార్ దంపతులు మరికొంతమంది ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.



వృద్ధులకు తువ్వాళ్లు పంచుతున్న దృశ్యం

కొంగొత్త ఆశలతో..!

జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. పల్లె నుంచి పట్టణం వరకు సందడి వాతావరణం నెలకొంది. 2024కు వీడ్కోలు పలుకుతూ 2025ను కొత్త ఆశలతో ఆహ్వానించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలుకుతూ వీధులను రంగవల్లికలతో తీర్చిదిద్దారు. కొత్త సంవత్సరంలో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. – సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ: కలిదిండి వెంకటరామరాజుకు జ్ఞాపికను అందజేస్తున్న సాఫ్ట్‌బాల్ సంఘ ప్రతినిధులు, పీడీలు



శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్ బోర్డు ఆర్ఐఓ దుర్గారావుకు శుభాకాంక్షలు



శ్రీకాకుళం న్యూకాలనీ: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో తిరుమల చైతన్య తదితరులు



శ్రీకాకుళం న్యూకాలనీ: ఏపీ ఎస్టీఫ క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీకాకుళం కల్చరల్: రంగస్థల కళాకారుల సమాఖ్య సభ్యుల సందడి



శ్రీకాకుళం అర్బన్: జేసీఐ ఆధ్వర్యంలో వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్: ఆర్‌జీయూకేటీ డైరెక్టర్ బాలాజీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది



ఎచ్చెర్ల క్యాంపస్: బీఆర్ఏయూలో వీసీ రజనికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది



జి.సిగడాం: మాజీ ఎమ్మెల్యే మీసాల నీలకంఠంనాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు



జి.సిగడాం: ఎంపీపీ మీసాల సత్యవతి ఆధ్వర్యంలో వేడుకలు



రణస్థలం: పాతర్లపల్లిలో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



రణస్థలం: జే.ఆర్.పురంలో పిన్నింటి సాయికుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు